www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 17 మార్చి 2023

5

తిరుపతి

జిల్లాకు వర్ష సూచన : జేసీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో మార్చి 16వ తేది నుంచి 20వ తేది వరకు జిల్లాకు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ముఖ్యంగా వరి పండించే రైతులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని పంటను కాపాడుకోవాలని రైతాంగానికి జిల్లా జాయింట్ కలెక్టర్ డి. కె బాలాజి తెలిపారు. వరి పంట కోతకు సిద్ధంగా ఉన్నట్లయితే అటువంటి రైతులు పంట కోతను ఈనెల 20వ తేదీ వరకు వాయిదా వేసుకోవాలని సూచించారు. పంట కోత పూర్తి అయి ఉంటే నూర్పిడి చేయని రైతులు కోసిన పంటను కుప్పగా వేసి తడవకుండా టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచాలని, కుప్ప చుట్టూ కాలువలా ఏర్పాటు చేసి మట్టిని కుప్ప వైపు గట్టుగా వేసి వర్షపు నీరు లోపలకి పోకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. పంట పొలంలో అధికంగా వర్షపు నీరు నిల్వ వుండకుండా పొలం గట్లను తెంచి ఉంచాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న, వాలిపోయి వున్న వరి పైరు, వర్షాల వల్ల వరి విత్తనాలు మొలకెత్తకుండా 5శాతం ఉప్పు ద్రావణం (50 గ్రా ఉప్పు ఒక లీటర్ నీటికి) పిచికారి చేసుకోవాలని తెలిపారు.

ఒరిగిందేంటి..?

జగనన్న 'సంక్షేమ' బడ్జెట్
ఈ ఏడాది వ్యవసాయ మీటర్లు
'ఆర్‌బికె'లు కర్షక దేవాలయాలుగా వర్ణన
వెటర్నరీ వర్సిటీకి రూ.138.50 కోట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

అసెంబ్లీలో గురువారం ఆర్థిక శాఖా మంత్రి ప్రకటించిన వార్షిక బడ్జెట్‌లో కొత్తదనం ఏమీ లేదు. తిరుపతి జిల్లాకు ప్రత్యేకంగా ఒరిగిందీ ఏమీ లేదు. అంతా జగనన్న 'సంక్షేమాల' బడ్జెట్‌గానే రూపకల్పన చేసినట్లుగా ఉంది. గురువారం రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను, వ్యవసాయ బడ్జెట్‌నూ ఇరువురు మంత్రులూ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వార్షిక బడ్జెట్ సంక్షేమాల బడ్జెట్‌గా ఉంటే, వ్యవసాయ బడ్జెట్ మాత్రం 'వ్యవసాయ మీటర్ల' బడ్జెట్‌గా ఉంది. ప్రత్యేకించి జిల్లాలకు ఒరిగిందేమీ లేదన్న విమర్శలను ప్రతిపక్షాలు నొక్కి చెబుతున్నాయి. ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు లేకపోవడం రాయలసీమ ప్రజానీకాన్ని నీరసింపజేసేలా ఉంది.

జగనన్న నవరత్నాల్లో భాగంగా పింఛన్లు, విద్యాదీవెన, వసతిదీవెన, రైతుభరోసా, రైతులకు వడ్డీలేని రుణాలు, ఆసరా, చేదోడు, వాహనమిత్ర, నేతన్న నేస్తం, లా నేస్తం, మత్స్యకార భరోసా, ఈబీసీ నేస్తం, కల్యాణమస్తు పథకాలకు ఎప్పటిలానే 'సంక్షేమం' పేరుతో రాష్ట్ర బడ్జెట్‌లో భాగంగానే జిల్లాలోని లబ్ధిదారులకు పథకాలు అందనున్నాయి. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి రూ.532 కోట్లను రాష్ట్రవ్యాప్తంగా కేటాయించారు.

హంద్రీనీవా-సుజల స్రవంతి ప్రాజెక్టు మొదటి దశ, రెండో దశలను 2023, డిసెంబర్ నాటికి పూర్తి చేయడానికి ప్రణాళిక చేయబడింది. గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు మొదటి దశను 2025, మార్చి నాటికి, రెండో దశను 2026, మార్చి నాటికి పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఈ ఏడాది వ్యవసాయానికి మీటర్లు

రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 96,300 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశారు. రాష్ట్రంలో 19.21 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ద్వారా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించిన నగదు బదిలీ కోసం వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం మీటర్లు బిగించనుంది. ఇందుకయ్యే ఖర్చు మొత్తం 5,692 కోట్లను ప్రభుత్వమే భరించనున్నట్లు ప్రకటించింది. అలాగే చిరు ధాన్యాలకు క్వింటా రూ.2500 చొప్పున కనీస మద్దతు ధర ప్రకటించింది. కర్షక దేవాలయాలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రకటిస్తూ విత్తనం నుంచి విక్రయం వరకూ రైతులకు సేవలందించనున్నట్లు ప్రకటించింది. ఆర్‌బికెలు, గోదాముల శాశ్వత భవన నిర్మాణానికి నిధులను కేటాయించింది. అయితే గత ఏడాది రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిన సేవలు నామమాత్రమే. రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు ప్రకటించింది. పెట్లూరు చీని, నిమ్మ పరిశోధన కేంద్రం, తిరుపతి చీని, నిమ్మ పరిశోధన కేంద్రాలకు 2 స్టార్ రేటింగ్ గుర్తింపు లభించింది. సిట్రస్ రీసెర్చి స్టేషన్ తిరుపతి వాణిజ్య నర్సరీకి 3 స్టార్ రేటింగ్ లభించింది.

వైఎస్‌ఆర్ చేయూత పథకం కింద పశువులు, గొర్రెలు, మేకలు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. 2023-24లో రెండు లక్షల పాడి పశువులును అందజేయుటకు ప్రణాళికలను తయారు చేశారు. పశు వైద్యశాలలకు మందుల సరఫరా నిమిత్తం ప్రతి రైతు భరోసా కేంద్రానికి నెలకు 2వేల చొప్పున రూ.65 కోట్లు ఈ ఏడాది ప్రతిపాదించారు. డాక్టర్ వైఎస్‌ఆర్ పశు నష్టపరిహారం కింద రూ.150 కోట్లను ప్రతిపాదించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో దేశవాళీ పశువుల (ఒంగోలు, పుంగనూరు, సాహివాల్) వీర్యాన్ని పరిరక్షించే అంశంపై పరిశోధనలు జరుగుతున్నాయి. 2022-23లో దాదాపు 5.63 లక్షల ఒంగోలు జాతి, పుంగనూరు జాతి వీర్యకణాలు, నాలుగు సుపీరియల్ బ్రీడింగ్‌ర్యామ్స్, 65వేలు పశుగ్రాస పిలకలను, 700 వనరాజా కోళ్లను రైతులకు అందజేశారు. మూడు పశు వైద్య అత్యవసర వైద్య వాహనాలు, రెండు పశు విజ్ఞాన ప్రచార వాహనాలతో రైతులకు సేవలు అందిస్తున్నారు. వెటర్నరీ వర్సిటీకి ఈ ఏడాది రూ.138.50 కోట్లు కేటాయించారు.

అంకెల గారడీ బడ్జెట్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప ఏమీ లేదని రాజకీయ పార్టీలు, మేధావులు విమర్శిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం ఈ బడ్జెట్ తోడ్పడదని, పెండింగ్ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయో స్పష్టత లేదన్నారు. వ్యవసాయం, విద్య, ఉపాధి, పెన్షన్లు, ఆరోగ్యం, కొత్త ఉద్యోగాల నియామకాలు ఏమీ లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌పై రాజకీయ పార్టీల అభిప్రాయాలు వారి మాటల్లోనే...

ప్రాజెక్టులు	2021-22	2022-23	2023-24
1. ఎస్ఎస్ కెనాల్	9.72 కోట్లు	62.55 కోట్లు	41.92 కోట్లు
2. కండలేరు	-	2.50 కోట్లు	11.54 కోట్లు
3. తెలుగుగంగ	428.82 కోట్లు	466.18 కోట్లు	798.11 కోట్లు
4. హంద్రీనీవా	447.40 కోట్లు	337.97 కోట్లు	270.14 కోట్లు
5. గాలేరు నగరి	801.20 కోట్లు	435.05 కోట్లు	855.35 కోట్లు
6. వెటర్నరీ వర్సిటీకి	97.59 కోట్లు	122.50 కోట్లు	138.50 కోట్లు
7. ఎస్వీయూనివర్సిటీకి	176.3 కోట్లు	170 కోట్లు	183.60 కోట్లు
8. పద్మావతి మహిళా వర్సిటీకి	46.45 కోట్లు	52.22 కోట్లు	56.40 కోట్లు

అప్పుల బడ్జెట్ : నరసింహయాదవ్

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు

రాష్ట్ర బడ్జెట్ అప్పుల బడ్జెట్ ప్రకటించింది తప్ప అభివృద్ధికి నిధుల కేటాయింపు ఏమీ లేదు. ధరలు పెరిగిపోయి ప్రజలు అవస్తలు పడుతున్నారు. యువతకు ఉపాధి లేదు. నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోంది. ఉపాధి కోసం యువత ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయి. అయినా ప్రభుత్వం పేదలను విస్మరించింది. ప్రతిపక్షాలపై దాడులు, దౌర్జన్యాలు, అరెస్టులు చేయడంలో ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై లేదు.

అన్ని వర్గాలనూ విస్మరించారు

వి.నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

వైసిపి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలనూ విస్మరించేలా ఉంది. కేవలం కార్పొరేట్ వ్యక్తులకు ఉపయోగపడే బడ్జెట్. దళితుల అభ్యున్నతికి నిధులు కేటాయించలేదు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెనకు పెద్దగా నిధులు కేటాయించలేదు. ఉన్నవాటిలో కోత విధించారు. అరవై ఏళ్లు పైబడిన వారికి పింఛన్ కొత్తగా లేదు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధుల ఊసే లేదు. కేవలం ఈ రాష్ట్రం అప్పులపై ఆధారపడి ఉంది. ధరలు విపరీతంగాపెంచి, ప్రజలపై భారాలు మోపే బడ్జెట్‌లా ఉంది.

రైతులకు తీవ్ర అన్యాయం

హేమలత, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి

ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో 62 శాతం వ్యవసాయం, అనుబంధ రంగాలకు అని చెప్పినా కేటాయింపులు తగిన విధంగా లేవు. గత బడ్జెట్ కంటే 2వేల కోట్లు నిధులను తగ్గించారు. వైఎస్‌ఆర్, పిఎం బీమా యోచనకు గత బడ్జెట్‌లో 1802 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది 1600 కోట్లకు కుదించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కనీసం బడ్జెట్‌లో 15శాతం నిధులూ పెంచలేదు. ప్రతి నియోజకవర్గానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెడతామని చెప్పినా కేటాయింపులు లేవు.

రాయలసీమకు తీరని అన్యాయం

నవీన్‌కుమార్‌రెడ్డి, రాయలసీమ పోరాట సమితి కన్వీనర్

ఏపీ బడ్జెట్‌లో అరచేతిలో వైకుంఠం చూపించారు. మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా ఏపీ బడ్జెట్ ఉంది. రాయలసీమ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాయలసీమలోని పెండింగ్ నీటి ప్రాజెక్టులకు చిల్లిగవ్వ కేటాయించకపోవడం అన్యాయం. టిడ్కో ఇళ్లకు నిధులు కేటాయింపులు లేవు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల ప్రస్తావన లేదు. విభజన హామీలను గాలికొదిలేశారు.

జాబ్‌క్యాలెండర్ ఏది

కిరణ్‌రాయల్, జనసేన

రాష్ట్ర బడ్జెట్లఓ జాబ్‌క్యాలెండర్ చూపలేదు. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడని బడ్జెట్ ఇది. రైతులను, పేదలను, యువతను, నిరుద్యోగులను విస్మరించారు. ఈ బడ్జెట్ కేవలం అదానీకి మాత్రమే ఉపయోగపడేలా ఉంది. రాఉంలో రోడ్లు బాగు చేయడానికి ఈ ప్రభుత్వం పెద్దగా నిధులను కేటాయించలేదు. ప్రజలను మోసం చేసే బడ్జెట్‌లా ఉంది.

పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఎక్కడ?

మురళి, సిపిఐ జిల్లా కార్యదర్శి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి నిధులు ఎక్కడా చూపించలేదు. ధరలు తగ్గించే ప్రస్తావనే బడ్జెట్‌లో లేదు. కేంద్ర బడ్జెట్ ఎలా కార్పొరేట్ వ్యక్తులకోసం రూపొందించారో, రాష్ట్ర బడ్జెట్ అలానే ఉంది. విద్య, ఉపాధి, వైద్యానికి కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోదు. పేదల గృహ నిర్మాణం పూర్తి చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చూపలేదు. పేదలను మభ్యపెట్టేలా బడ్జెట్ ఉంది.



ఉపాధ్యాయ ఎంఎల్‌సి కౌంటింగ్‌లో...

పీడీఎఫ్, వైసిపి పోటాపోటీ

పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి 1769 ఓట్ల లీడింగ్
చెల్లని ఓట్ల విషయంలో వివాదం
రిటర్నింగ్ అధికారి జోక్యంతో ప్రశాంతం
'ఫలితాలు' అర్ధరాత్రి తరువాతే...

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం ఫలితాల్లో వైసిపి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య పోటాపోటీ నెలకొంది. ప్రతి రౌండ్‌లోనూ నరాలు తెగేంత ఉత్కంఠ నెలకొంది. వైసిపి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి స్వల్ప మెజార్టీతో బయట పడుతూ వచ్చారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గురువారం ఉదయం 8 గంటలకు చిత్తూరు - తిరుపతి రహదారిలోని ఆర్‌విఎస్ లా కళాశాలలో రిటర్నింగ్ అధికారి హరినారాయణ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాజశేఖర్ సమయంలో ప్రారంభమయ్యింది. మొత్తం 24,714 ఓట్లు పోలయ్యాయి. 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక రౌండ్‌కు ఏడువేల చొప్పున మూడు రౌండ్లను లెక్కించారు. 465 ఓట్లు చెల్లకుండా పోయాయి. మూడున్నర రౌండ్లకు గాను వైసిపి అభ్యర్థికి 10,372 ఓట్లు రాగా, పీడీఎఫ్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి 8,603 ఓట్లు వచ్చాయి. టిడిపి మద్దతు ఇచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్థి ఎల్‌సి రమణారెడ్డికి 2286 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డికి మ్యాజిక్ ఫిగర్ 12,500 ఓట్లు రావాల్సి ఉంది. దీంతో 'రెండో ప్రాధాన్యత' ఓటు అవసరమయ్యింది.

వైసిపి, పీడీఎఫ్ మధ్య వివాదం

వైసిపి అభ్యర్థికి 2,128 ఓట్లు కావాల్సి ఉంది. చెల్లని ఓట్లనూ పరిగణనలోకి తీసుకుని, తరువాత రెండో ప్రాధాన్యతకు వెళ్లాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాజశేఖర్ సూచించారు. అయితే పీడీఎఫ్ అభ్యర్థులు మొదటే చెప్పకుండా, మధ్యలో చెప్పడం ఏంటని వాగ్వివాదానికి దిగారు. ఎన్నికల అధికారి హరినారాయణ జోక్యం చేసుకుని పారదర్శకంగా కౌంటింగ్ జరిపిస్తామని, విశాఖలోనూ, పశ్చిమ రాయలసీమలోనూ ఇలానే జరిగిందని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఒకటికి రౌండ్ వేసి టిక్ కొట్టి ఉంటే ఆ ఓటు చెల్లుతుందని, ఒకటి వేసి టిక్ కొడితే చెల్లనిదిగా చూడాలని, ఓటర్లను గౌరవించాలని సూచించారు. ఇరు గ్రూపులు అంగీకరించాయి. చెల్లని ఓట్లను పరిగణనలోకి తీసుకుని లెక్కించారు. 637గా ఉన్న చెల్లని ఓట్లు ఉన్నాయి. పరిగణనలోకి తీసుకున్న లెక్కల తరువాత 465గా చెల్లలేదని తేల్చారు. 88 వైసిపి అభ్యర్థికి, 60 పిడిఎఫ్‌కు, 24కు ఎపిటిఎఫ్‌కు కలిపారు. వైసిపికి 10,372, పీడీఎఫ్‌కు 8,603, ఎపిటిఎఫ్‌కు 2,286 ఓట్లుగా కలిసొచ్చాయి. పీడీఎఫ్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిపై వైసిపి అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి 1769 ఓట్ల మెజార్టీతో 'మొదటి' ప్రాధాన్యతలో లీడ్‌గా నిలిచారు. రెండో ప్రాధాన్యత లెక్కింపు కార్యక్రమం రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యింది. అర్ధరాత్రి పైనే ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

ఉమ్మడి ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు ఆర్ వి ఎస్ లా కాలేజీ లో ఎన్నికల పరి శీలకులు కోన శశిధర్ ఐఎఎస్. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో మొత్తం 917 మంది సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయ కౌంటింగ్‌లో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

మొదటి రౌండ్		
వైసిపి		3079
పీడీఎఫ్		2522
ఎపిటిఎఫ్	847	
లీడ్		557 (వైసిపి)
రెండో రౌండ్		
వైసిపి		2964
పీడీఎఫ్		2560
ఎపిటిఎఫ్	933	
లీడ్		404 (వైసిపి)
మూడో రౌండ్		
వైసిపి		3,008
పీడీఎఫ్		2,481
ఎపిటిఎఫ్	66	
లీడ్		521 (వైసిపి
నాలుగో రౌండ్		
వైసిపి		1233
పీడీఎఫ్		980
ఎపిటిఎఫ్	416	
లీడ్		252 (వైసిపి)

పట్టభద్రుల తొలిరౌండ్‌లో టీడీపి లీడ్

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి కౌంటింగ్‌లో టిడిపి ముందంజలో ఉంది. తొలి రౌండ్‌లో 40 టేబుళ్లు ఉండగా టిడిపి మెజార్టీ కనిపించింది. వైసిపి ఒకే ఒక్క టేబుల్లో మెజార్టీ ఉంది. వైసిపి అభ్యర్థి పేర్నేటి శ్యాంప్రసాద్‌రెడ్డిపై టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 4,300 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. పీడీఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి మూడో స్థానంలో నిలిచారు. ఈ మూడింటి మధ్యే పోటీ చివరి వరకూ ఉండనుంది. తొలిరౌండ్‌లో వైసిపి చెల్లని ఓట్లు 3,800 ఓట్లు కావడం గమనార్హం. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ఫలితం మరింత జాప్యం కానుంది.. 2,68,387 ఓట్లు పోలయ్యాయి. రెండు స్థానాల రీపోలింగ్ ఓట్లు 636, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 786 ఉన్నాయి. ఆర్‌విఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో 40 టేబుళ్లను ఏర్పాటు చేసినప్పటికీ కౌంటింగ్ మొత్తం పూర్తయ్యేసరికి శుక్రవారం అర్ధరాత్రి దాటినా ఆశ్చర్యపోనక్కరలేదు.

ఎస్వీబీసీకి రూ.11 లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మహారాష్ట్రకు చెందిన సునీల్ లఖన్ కుమార్ అగర్వాల్ గురువారం ఎస్వీబీసీ ట్రస్ట్‌కు రూ 11 లక్షలు విరాళం అందించారు. ఎస్వీబీసీ కార్యాలయంలో చైర్మన్ శ్రీ సాయికష్ణ యాచెంద్ర, సిఈవో షణ్ముఖ్ కుమార్‌కు దాత ప్రతినిధులు రాఘవేంద్ర, బాలసుదర్శన్ రెడ్డి ఈ మేరకు డిడిని అందజేశారు.

6న తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరంలో వెలసివున్న శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం ఏప్రిల్ 6న జరగనుంది. పురాణప్రాశస్త్యం ప్రకారం తిరుమలలోని శేషగిరులలో 3 కోట్ల 50 లక్షల పుణ్యతీర్థాలు ఉన్నాయని ప్రతీతి. ఈ తీర్థాలలో ధర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్య, ముక్తిప్రదాలు కలిగించేవి 7 తీర్థాలు. అవి స్వామివారి పుష్కరిణి, కుమారధార, తుంబురు, రామకష్ణ, ఆకాశగంగ, పాపవినాశనం, పాండవ తీర్థాలు. ప్రకతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

క్రికెట్ స్టేడియం త్వరగా పూర్తి చేయండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గొల్లవాణిగుంట వద్ద ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని గొల్లవాణిగుంట వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం, బండ్ నిర్మాణ పనులను గురువారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట డి.ఈ. గోమతి, ఏ ఈ కామ్ ప్రతినిధులు బాలాజీ, అనిల్, కాంట్రాక్టర్లు ఉన్నారు.

త్వరలో చెన్నై శ్రీవారి ఆలయ పునర్నిర్మాణం : టీటీడీ

ప్రజాశక్తి - తిరుమల

చెన్నయ్ టి.నగర్ లోని శ్రీవారి ఆలయం త్వరలో పునర్నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి వెల్లడించారు. చెన్నై నగరంలోని జిఎన్ చెట్టి వీధిలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో గురువారం జరిగిన విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో ఛైర్మన్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 నుండి 9.45 గంటల మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగిందని చెప్పారు. ప్రఖ్యాత సినీనటి కాంచనతోపాటు వారి కుటుంబ సభ్యులు రూ.40 కోట్లకు పైగా విలువైన ఈ స్థలాన్ని టీటీడీ కి విరాళంగా అందించారని తెలిపారు. దాతలతోపాటు చెన్నై భక్తుల విజ్ఞప్తి మేరకు ఈ స్థలంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నిర్మించినట్టు చెప్పారు. టీటీడీ రూ.10 కోట్లతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టిందని, దీంతోపాటు చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి, సభ్యులు స్మిత ఇతర సభ్యుల ఆధ్వర్యంలో రూ.5 కోట్లతో గాలిగోపురం, కలశాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆలయంలో శుక్రవారం ఉదయం విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి స్వామివారి సమక్షంలో ప్రాణప్రతిష్ట, మహాకుంభాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం తరహాలోనే ఇక్కడ నిత్య కైంకర్యాలు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తామన్నారు. గురువారం ఉదయం చతుష్టానార్చన, మూర్తిహెూమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, ధ్వజస్తంభ ఛాయ జలాధివాసం, బింబ నయనోన్మీలనం నిర్వహించారు. సాయంత్రం శయనాధివాసం చేపట్టారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శేఖర్ రెడ్డి, డెప్యూటీ ఈవో విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ 1161 మంది గైర్హాజర్

తిరుపతి సిటి : ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు గురువారం ఇంటర్ రెండో సంవత్సరం తెలుగు, సంస్కతం పరీక్షలు జరిగాయి. మొత్తం రెండు జిల్లాలోని 141 సెంటర్లల్లో జనరల్ కేటగిరిలో 42300 మంది విద్యార్థులకు గానూ 1161 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.మొత్తం 41139 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని,అదేవిధంగా తిరుపతిలో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయినట్లు తిరుపతి ఆర్ ఐ వో వి రమేష్ విలేకరులకు తెలిపారు.

ఇంటర్ విద్యార్థిపై ఎస్‌ఐ దురుసుప్రవర్తన

ప్రజాశక్తి - వరదయ్యపాళెం తిరుపతి జిల్లా వరదయ్యపాళెంలో ఇంటర్మీయట్ పరీక్ష కేంద్రానికి కాస్త ఆలస్యంగా హాల్ టికెట్ మరిచిపోయి వచ్చిన విద్యార్థిపై ఎస్‌ఐ నాగార్జున్ రెడ్డి దురుసు ప్రవర్తన చర్చనీయాంశంగా మారింది. వరదయ్యపాళెంలో పరీక్షాకేంద్రం వద్ద ఎస్‌ఐ నాగార్జున్ రెడ్డి విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆలస్యంగా హాల్‌టికెట్ మరిచిపోయి వచ్చిన ఓ విద్యార్థిపై చేయి చేసుకోవడం సర్వత్ర విమర్శలకు దారితీసింది. దుర్భాషలాడుతూ విద్యార్థిపై చేయి చేసుకున్న ఎస్‌ఐ నాగార్జున్ రెడ్డి చర్యలను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బాధ్యతాయుతమైన స్థాయిలో ఉండి ఇలా చేయడం ఏమి బాగోలేదని, ఎస్‌ఐ తీరుమార్చుకుంటే మంచిదని ప్రజలు హితవు పలుకుతున్నారు. పరీక్షకు వెళ్లే ముందు విద్యార్థిని మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తే ఆ విద్యార్థి పరీక్ష ఎలా బాగా రాయగలరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాల్లో రీసర్వే వేగవంతం చేయాలని, జాతీయ రహదారుల భూసేకరణ, గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని, తాగునీటి సమస్య లేకుండా చేపట్టాల్సిన చర్యలపై గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత కార్యదర్శులతో, కలెక్టర్లు, జేసీలతో అమరావతి నుంచి సమీక్షించి, పలు సూచనలు చేశారు. తిరుపతి జిల్లా నుంచి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జేసీ డీకె బాలాజీ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. భూహక్కు, భూరక్ష రీసర్వేలో గ్రౌండ్ వ్యాలిడేషన్, గ్రౌండ్ ట్రూతింగ్‌స్టోన్ ప్లాంటేషన్‌ను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అత్యవసరం ఉంటేనే బయటకు రావాలని సూచించారు. పాఠశాలల్లో, విద్యాలయాల్లో తగినంత తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో తాగునీటి సమస్య ఎదురుకాకుండా ముందుగానే గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ కమిషన్లు ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేలా చూడాలన్నారు. జాతీయ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రోజువారీగా 200 ఇళ్లు పూర్తి అయ్యేలా లక్ష్యం నిర్దేశించికుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల హాజరు, పనిదినాలు పెంచాలని సూచించారు. హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లు, ద్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, సర్వే అధికారి జయరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి విజయ్‌కుమార్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్‌నారాయణ, మెప్మా పీడీ రాధమ్మ, స్కిల్ డెవలప్‌మెంట్ శ్యాంమోహన్ పాల్గొన్నారు.

నేతన్న బజార్ల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కరోనా తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేతలు తీవ్ర కష్టాల్లోకి నెట్టబడ్డామని, చేనేత ఉత్పత్తులు ముడి సరుకులపై ధరలను తగ్గించి చేనేత ఉత్పత్తులను ప్రతి నియోజకవర్గంలో విక్రయించుకోవడానికి నేతన్న బజార్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర జౌళి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు గురువారం జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సుంకర చిన్నరెడ్డిబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని చేనేత కార్మికులకు, ఉప వృత్తులు చేసే వారికి వర్తింపజేయాలని, నేతన్నల పెన్షన్ వయసు 50 నుంచి 45 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో చేనేత వృత్తిలో నష్టాలు ఎదుర్కొని ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు రూ.7 లక్షలు ఇవ్వాలని, ఉచిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు సంజీవ్ కుమార్, శాసనమండలి సభ్యులు పోతుల సునీతకు చేనేతల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బిడికించి విజయలక్ష్మి, చేనేత నాయకులు బిడికించి చంద్రమౌళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్బాల వెంకటరమణ, రాష్ట్ర ఉపకార్యదర్శి ఉద్దంటి సురేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిచ్చుక సోమరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడ సూర్య భాస్కర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వానపల్లి సీతాదేవి పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లకు
ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిప్యూటీ సీఎం, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఏపీ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కె.వి నారాయణరావుకు క్యాంపు ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న చిన్నపాటి ఉద్యోగులకు చాలీచాలని జీతంతో ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారన్నారు. ఎర్రావారిపాలెం మండలంలో సంవత్సరాల తరబడి కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ధనుంజయ, కార్యదర్శి ఆనంద్, కోశాధికారి అహ్మద్బి, సభ్యులు లావణ్య, రామాంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీనే అధికార దుర్వినియోగం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వినాయక చవితి మహోత్సవ కమిటీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ పబ్బం గడుపుకునే బీజేపీ నాయకుడు సామంచి శ్రీనివాస్ రాజకీయాలపై కనీస అవగాహన లేని వ్యక్తి అని తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ కట్టా గోపియాదవ్ విమర్శించారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివద్ధి పనులు నిర్విరామంగా జరుగుతున్నాయని, ఎంతో సుందరంగా వినాయకసాగర్‌ను తీర్చిదిద్దిన విషయం తెలియని వ్యక్తి సామంచి శ్రీనివాస్ అన్నారు. వైసీపీ ఏనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని, దేశంలో అధికారంలో లేని ప్రాంతాల్లోనూ బీజేపీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. యాదవ కుల అభివృద్ధికి సముచిత స్థానం ఇచ్చి గౌరవించిన ఘనత వైసీపీదేనని, యాదవులకు ఇంతటి గౌరవం దక్కుతుంటే బీజేపీ నాయకుడు సామంచి శ్రీనివాస్ తన ఇష్టానుసారంగా మాట్లాడటం సబబు కాదన్నారు. వైసీపీ నాయకులు బొమ్మగుంట రవి, చింతా రమేష్ యాదవ్, కృష్ణమూర్తి, బాలసుబ్రమణ్యం, బాలాజీ, మోహన్‌బాబు యాదవ్ పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో షాదీమహల్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరులో నూతనంగా నిర్మిస్తున్న షాదీ మహల్ పూర్తి కావస్తోందని.. మంత్రి ఆర్‌కే రోజా, సీఎం జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీఎం మాహీన్ కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ ఉపవాసాలు ప్రారంభమవుతున్న సందర్భంగా నగరి నియోజకవర్గంలోని మసీదులకు మరమ్మతుల కోసం, శ్మశానాలకు ప్రహరీ, దర్గాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మంత్రితోపాటు బుధవారం కలిసి కోరారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

మునస్వామినాయుడు మృతికి సంతాపం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపాలిటీలోని కండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గిరి తండ్రి మునస్వామినాయుడు అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు గాలి జీవరత్నంనాయుడు, బాబు నాయుడు, పట్టణ కార్యదర్శి ధనపాల్, నాయకులు కరుణయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

అమరజీవికి నివాళులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగమూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జేసీ డీకే బాలాజీతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించారని తెలిపారు. ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని.. తర్వాత 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడంతో మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడన్నారు. 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారని, అమరజీవి పొట్టి శ్రీరాములు గౌరవార్ధం తపాలశాఖ 2000 మార్చి 16న ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేశారని తెలిపారు. మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలతో వారి జీవిత విశేషాల నుంచి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ, సాధికార ఇన్‌ఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, కలెక్టరేట్ ఏవో జయరాములు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపస్: తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని టీటీడీ జేఈవో సదా భార్గవి కొనియాడారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించారు. జేఈవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు టీటీడీ మొదటిసారిగా శ్రీపొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. తెలుగు భాషకున్న ప్రాముఖ్యత, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను దష్టిలో ఉంచుకుని ఆయన అహింసా పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని చెప్పారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవాడే నాయకుడిగా నిలుస్తాడన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా వెళ్లాలన్న ఆయన దఢ సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ఉపన్యాసకులుగా విచ్చేసిన తిరుపతికి చెందిన డా. మన్నవ గంగాధరప్రసాద్ మాట్లాడుతూ చెన్నైలో పుట్టి పెరిగిన పొట్టి శ్రీరాములు ముంబైలో రైల్వే ఉద్యోగం చేశారని చెప్పారు. ఆ తర్వాత గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమానికి వెళ్లారని చెప్పారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. గాంధీజీ స్ఫూర్తితో దళితులను ఆలయ ప్రవేశం చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గాంధీ స్మారక నిధి సంచాలకులుగా మద్రాస్ రాష్ట్రమంతా పర్యటించేవారని, తద్వారా ఆయనకు ప్రజా సమస్యలు తెలిసేవని చెప్పారు. చెన్నై రాయపేట రోడ్డులోని బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహార దీక్ష ప్రారంభించారని, ఎంతో పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని వివరించారు. చెన్నైలోని పొట్టి శ్రీరాములు స్మారక మందిరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గంగాధర ప్రసాద్ గుర్తు చేశారు. సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎఫ్ఏసిఏవో రవి ప్రసాదు, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, డీఈవో భాస్కర్‌రెడ్డి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. ఆకెళ్ల విభీషణశర్మ, టీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు కృషి శ్లాఘనీయం

తిరుపతి సిటీ: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఎనలేని కృషి చేశారని ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అన్నారు. గురువారం తిరుపతిలోని కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వై. లక్ష్మీనరసయ్య, కె. విజయ కుమార్ రెడ్డి, కె. గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఎ.రాధా జయశ్రీ, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, సురేంద్రరావు, సత్యనారాయణ, శారద, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

కోట: స్థానిక శ్రీ చైతన్య స్కూల్‌లో గురువారం శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని ప్రిన్సిపల్ వెంకట సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీన్ శివయ్య, ఇన్‌ఛార్జిలు హరిత, వినీల తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శనీయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు పీజే చంద్రయ్య శెట్టి అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123 వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మురళీకృష్ణ, స్వరూప్, చీదేళ్ల లోకేశ్వరరావు, కొండా సతీష్, విజనపల్లి చంద్రశేఖర్, తులసీకృష్ణ, వెంకటరత్నం, ముచేలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

24 కిలోల గంజాయి స్వాధీనం
నలుగురి అరెస్టు

ప్రజాశక్తి-రేణిగుంట: అక్రమంగా కారులో గంజాయిని తరలిస్తుండగా డీఎస్పీ రామచంద్ర ఆధ్వర్యంలో సీఐ సుబ్బారెడ్డి దాడులు చేపట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బుధవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా రమణ విలాస్ సర్కిల్ వైపు నుంచి వేగంగా వచ్చి పోలీసులను చూసి కారును ఆపి పారిపోతుండగా.. వారిలో రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ ఏఎన్ఆర్ కాలనీకి చెందిన కుమార్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా 19 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించగా వచ్చిన సమాచారం మేరకు అంకమ్మనాయుడు మిట్ట గ్రామం వద్ద పురుషోత్తమన్ మణికంఠ రాజు, పెరుమాళ్ శివ, పెరుమాళ్ కన్నన్ నలుగురు వద్ద నుంచి సుమారు నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. గంజాయి విలువ సుమారు రూ.75 వేలు ఉంటుందని డీఎస్పీ రామచంద్ర తెలిపారు. అలాగే ఓటేరుకు చెందిన వంశీ గంజాయితో పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా గంజాయిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని.. ఎవరైనా గంజాయిని తరలిస్తుంటే 100 కి డయల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సీఐ సుబ్బారెడ్డిని, పోలీసు బందాన్ని అభినందించారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బాలాయపల్లి: బాలింతలు, గర్భిణులకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంలో జాప్యం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని స్త్రీ సంక్షేమ శాఖ వెంకటగిరి క్లస్టర్ సీడీపీవో షంషాద్ బేగం అన్నారు. గురువారం మండలంలోని జయంపు, మన్నూరు, అలిమిలి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా శిశు మరణాలు అరికట్టేందుకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింద న్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలకు వడ్డించారు.

కార్బన్ రహిత సమాజ స్థాపనకు కృషి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో కీలకంగా ఉన్న బ్యాటరీ వాహనాల వినియోగాన్ని పెంచి కార్బన్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దామని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో నానో స్ట్రక్చర్డ్ మెటీరియల్స్ టూ బ్యాటరీ అండ్ సూపర్ కెపాసిటర్స్(ఎన్ ఎం బి ఎస్-2023) అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సును ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసెర్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ విజయమోహనన్ పిళ్లై, బెంగళూరు రేవ యూనివర్సిటీ రసాయన విభాగం డాక్టర్ డీహెచ్ నాగరాజ్, ఎస్వీసీఈ విభాగాధిపతి ఎన్.మనోహర్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ బాబు, కో కన్వీనర్ రెడ్డి మోహన్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని, వనరుల కొరతను నియంత్రించడంలో బ్యాటరీ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని, తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు కార్బన్ రహిత సమాజ స్థాపనకు కషి చేసిన వారమవుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. చంద్రశేఖర రావు, వివిధ విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రో బయాలజీలో రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ రీసెంట్ అడ్వాన్సస్ ఇన్ మైక్రోబియల్ టెక్నాలజీ అండ్ అలైడ్ సైన్సెస్ 2023 మార్చి 16వ తేదీన మౌఖిక ప్రదర్శనతో ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ సత్యనారాయణ ఎన్.గుమ్మడి, బయలాజికల్ ప్రాసెస్ ఫర్ కెఫెన్ డిగ్రిడేషన్ గురించి ప్రసంగించారు. మౌఖిక ప్రదర్శనలు, పోస్టర్ ప్రదర్శనలు కొనసాగాయి. ప్రొఫెసర్ బి. ఆండాలు ఫైటో కెమికల్ అండ్ దేర్ బయో ఆక్టివిటీ-స్పెషల్ రెఫరెన్స్ టు స్పైసెస్ గురించి మాట్లాడారు. పొఫెసర్ పి ఉమామహేశ్వరి రెండు రోజుల్లో జరిగిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రొఫెసర్ పి. సువర్ణలతాదేవి విచ్చేసిన అతిథులకు ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పారు. చివరగా ప్రొ.చండీ కుమారి , ప్రొ.జయమాధురి విజేతలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో డాక్టర్ వాణి, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ జ్ఞానేశ్వరి,మిస్ లేక రమని, డాక్టర్ భార్గవి,రీసెర్చ్ స్కాలర్స్ మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఆత్మ పరిశీలన చేసుకోవాలి
వన్నెకుల క్షత్రియ నేతలు మిన్నల రవి, చిన్నారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రష్ ఆస్పత్రి అధినేత, శాసన మండలి సభ్యుడు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడే ముందు ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని వన్నెకుల క్షత్రియ నేతలు మిన్నల రవి, చిన్నారెడ్డి హితవు పలికారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ లో గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ ఎవరో చెప్పిన మాటలు విని బొజ్జల సుధీర్‌రెడ్డిని విమర్శించడం భావ్యం కాదన్నారు. డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అంటే తమకెంతో గౌరవం అన్నారు. అలాంటి వ్యక్తి చెప్పుడు మాటలు విని మాట్లాడటం మంచిది కాదన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబం ఎలాంటిదో తమకంటే సిపాయి సుబ్రహ్మణ్యంకే ఎక్కువ తెలుసన్నారు. దామోదరం అనే వ్యక్తి మాటలు విని విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కులం తాకట్టు పెట్టే వారిని నమ్మవద్దని వారు కోరారు. సమావేశంలో పోలురు శ్రీనివాసులు రెడ్డి, ఎంఎస్ రెడ్డి, మంగరెడ్డి, బయ్యారెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా ప్రకృతి వైద్యం

ప్రజాశక్తి-డక్కలి: వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రముఖ ప్రకృతి వైద్య క్లినిక్, రిటైల్ నేచురల్ ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీ సంస్థ 'హీలింగ్ హస్త హెర్బల్ కాన్సెప్ట్స్' వ్యాపార ప్రణాళికతో కూడిన ఒక నివేదికను ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లోని సెంటర్ ఫర్ బిజినెస్ మార్కెట్స్ బుధవారం విడుదల చేసింది. హీలింగ్ హస్త రిటైల్ ఆరోగ్య ఉత్పత్తుల విభాగం వచ్చే ఐదేళ్లలో 10 రెట్లు పెరుగుతుందని, 2027-2028 నాటికి 2.5 కోట్ల డాలర్ల ఆదాయాన్ని చేరుకుంటుందని ఈ నివేదికలో అంచనా వేశారు. అత్యంత విజయవంతమైన ప్రముఖ నేచురల్ వైద్యులు బొలిగుల మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ మై డాక్టర్ నొప్పి నివారణ నూనె ఆవిష్కర్త అయిన హీలింగ్ హస్త మరింత వృద్ధి చెందడానికి మిగిలిన ఉత్పత్తులు తోడ్పడతాయన్నారు. ముక్కు దిబ్బడ నుంచి తక్షణ ఉపశమనం కలిగించే రెల్ఫ్ నూనె, శంగార సమయంలో శీఘ్రస్కలనం సమస్యను నివారించే సెక్స్-ఈ టాబ్లెట్లు, జుట్టు రాలడాన్ని, చీలిక జుట్టు సమస్యలకు చికిత్స అందించే పేటెంట్ పొందిన ఆయుర్వేద నూనె కైదర్యా హెర్బల్ హెయిర్ ఆయిల్, టైటస్ స్లిం పౌడర్, డాక్టర్ ఎం నొప్పి నివారణ ఉత్పత్తులు ఉన్నాయన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCPAL JUNIOR CIVIL JUDGE : RAJAMPETA
I.A.NO: 398 OF 2021 IN
O.S.NO: 227 0F 2021

KATARU LAKSHMI REDDY, Son of Kataru Gangi Reddy, Hindu, aged about 76 years, Senior Citizen, residing at Door No: C40-59-2, Mutharasu Palli, H/o China Chowk,Kadapa city & District & 5 OTHERS. ...Petitioners/Plaintiffs

Vs

1) THUMMALURU KOTESWARI, wife of Thummaluru Rama MohanReddy, Daughter of late Kataru Rama Subba Reddy, Hindu,aged about 42 years, residing at Door No: 7/3/93,Mada Street, Tirupati Town, Chittoor District.
2) MUKKA DHANA BHAGYAMMA, wife of M.Sunil Kumar Reddy, Daughter of late Kataru Rama Subba Reddy, Hindu, aged about40 years, residing at Door No: 4/88, Satya Sai Nagar, Kesavanayana Kunta Last, Tirupati Town.

...Respondents/Defendants No:12&13

NOTICE TO RESPONDENTS/DEFENDANT NO: 12 & 13 UNDER ORDER 39 RULE 1 C.P.C READ WITH SECTION 151 OF C.P.C

Where as the Petitioners/Plaintiffs herein filed the suit for partition and separate possession in respect of suit schedule Properties and further filed the I.A.No: 398 of 2021 from alienating the said properties and you being Respondents/Defendants No: 12 & 13 and the said IA/suit stand posted on 27-03-2023 for your appearance therefore you being the Respondents/Defendants No: 12 & 13 here by instructed to appear before the Hon'ble court on 27-03-2023 AT 10-30 A.M SHARP at 10-30 A.M sharp personally or through an Advocate, failing which the matter will be decide as x-parte.

//By Order of the Hon'ble Court//
S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN
Advocates For the Petitioners/Plaintiffs

గ్రామపంచాయతీ కార్యాలయం, తిరుచానూరు

రె.క నెం. 05/2023 తేది: 16-03-2023

చిత్తూరు జిల్లా : తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామపంచాయతీ

ప్రైవేటు బస్టాండు, మరుగుదొడ్లు మరియు అంగడి గదుల బహిరంగ వేలపు నోటిఫికేషన్

2023 వ సంవత్సరము ఏప్రిల్ నెల 01 తేదీ మొదలు 2024 వ సంవత్సరము మార్చి నెల 31వ తేదీ వరకు కూడిన ఒక సంవత్సరమునకు తిరుచానూరు గ్రామ పంచాయతీకి చెందిన **టూరిస్టు బస్టాండు (APSRTC** బస్సులు, ప్రభుత్వ వాహనములు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ వాహనములు మినహాయించి) మరుగుదొడ్ల సముదాయము నందు రుసుము వసూలు చేయు గుత్త హక్కును మరియు వాణిజ్య సముదాయపు అంగడి గదులను నెలవారి బాడుగ పద్ధతిపై ఇచ్చుటకు **2023-2024** వ సంవత్సరమునకు **23.03.2023 వ తేది గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు** తిరుచానూరు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అనంతరము **సాయంత్రం 3.00 గంటల నుండి** బహిరంగ వేలము వేయబడును. బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు. టెండరు దారుల సమక్షమున తెరువబడును. వేలము నందు మరియు సీల్డు టెండరు నందు హెచ్చుపాట ఏదైతే దానినే పరిగణలోనికి తీసుకొనబడును. సదరు బహిరంగ వేలమును నిలుపుదల చేయుటకు, పాక్షికంగా రద్దుపరచుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారము కలదు.

క్రమ సంఖ్య	గుత్త వివరములు	చెల్లించవలసిన ధరావత్తు	సబ్-రిజిస్ట్రారు/తహసీల్దారు కార్యాలయము నుండి అవసరమగు సాల్వెన్సీ	సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన ధరావత్తు
1.	ప్రైవేటు టూరిస్టు బస్టాండు (APSRTC ప్రభుత్వ వాహనములు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ వాహనములు మినహా)	25,00,000/-	25,00,000/-	40,00,000/-
2.	20 అంగడి గదులను (గది నెం.11 తప్ప) నెలవారి బాడుగ పద్ధతిపై బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు (8వ నెంబరులో గల గదిని నాయీ బ్రాహ్మణులకు కేటాయించడమైనది.)	20,000/-	-	-
	అంగడి గది నెం. 11 నకు (మెట్లక్రింద గది)	10,000/-	-	-

చెల్లించవలసిన ధరావతు వివరములు

షరా : 1. వేలములో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు వుండరాదు. ధరావత్తు మొత్తము చెల్లించుటకు జాతీయ బ్యాంకుల నుండి తీసిన డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు మాత్రమే స్వీకరించబడును. డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతి, తిరుచానూరు పేరున తీసి వేలమునకు ముందుగా అందజేయవలెను. హెచ్చు పాటదారుని పాటను గ్రామ పంచాయతి వారు ఖాయపరచిన పిదపనే మిగిలిన డిపాజిట్టుదారులకు నిబంధనల మేరకు వారి డి.డి. లను వారికి వాపసు చేయబడును. బహిరంగ వేలము పూర్తి అయిన వెంటనే ఒకటవస, రెండవ హెచ్చు పాటదారుల వేలము డిపాజిట్టు మినహా మిగిలిన వారికి వారు చెల్లించిన డిపాజిట్టు డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు వాపసు ఇవ్వబడును. **2.** నిర్ణీత డిపాజిట్లు చెల్లించినవారిని మాత్రమే బహిరంగ వేలమునకు అనుమతించబడును. ఇతరులు బహిరంగ వేలము నందు పాల్గొనుటకు అనుమతించబడదు. మరియు డిపాజిట్టు చెల్లించువారు జిఎస్‌టి నెంబరును కలిగి ఉండవలెను. మరియు పాస్‌పోర్టు సైజు ఫోటో ఒకటిని మరియు నివాసపు నిర్ధారణ కార్డులు అనగా ఆధార్/ఓటరు కార్డు/డ్రైవింగ్ లైసెన్సు/పాన్ కార్డు / పాస్‌పోర్టు/ రేషన్ కార్డు ఏదేని ఒకటిని అర్జీకి జతపరచి ఇవ్వవలెను. **3.** సాల్వెన్సీ అనగా సబ్ రిజిష్టరు/తహసీల్దారు కార్యాలయము నుండి పొందిన సాల్వెన్సీ మాత్రమే స్వీకరించబడును. మరియు బ్యాంకు గ్యారెంటీ అనగా (సాల్వెన్సీ సర్టిఫికెట్ నందు పొందపరచబడిన గ్యారెంటీ మొత్తము పాటదారుడు చెల్లించని యెడల బ్యాంకు వారు పూచికత్తుగా వుండు విధముగా) **4.** వేలపుదారుడు వేలము ఖాయపరిచిన **"7"** రోజుల లోపల వేలపు మొత్తమునకు మరియు ప్రస్తుతం పరిగణలో ఉన్న రేట్ల మేరకు స్టాంపు డ్యూటీని చెల్లించవలెయును. మరియు నిబంధనల మేరకు Income Tax మరియు GST చెల్లించవలెను.

షెడ్యూలు-1 (ప్రైవేటు బస్టాండు)
రుసుములు వసూలు చేయవలసిన వివరములు

వ.నెం	టూరిస్టు బస్టాండు నందు వసూలు చేయవలసిన వాటి వివరములు	వసూలు చేయవలసిన రుసుము
1.	తిరుపతి-తిరుచానూరు తిరుగు ప్రైవేటు బస్సులకు 1కి రోజుకి 1కి	100.00
2.	టూరిస్టు బస్సులకు, మెటడోరు వ్యాను రోజు 1కి	100.00
3.	శ్రీ శ్రీనివాస మాక్సీ క్యాబ్ వ్యాన్ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ లైసెన్సు పొందిన వారి వద్ద నుండి మాత్రం మెటడోరు వ్యాను రోజు 1 కి	70.00
4.	క్వాలీస్, సుమో, ట్రాక్స్, కారు మొదలగు వాహనములకు 1 రోజు 1 కి	60.00
5.	జీపు, ట్రాక్టరు మొదలగు వాహనములకు 1 రోజు 1 కి	50.00
6.	ఆటో వాహనములకు 1 రోజు 1 కి	5.00

గమనిక:- బస్టాండు ప్రస్తుతము వున్న రీతిలోనే ఫీజులు వసూలు చేసికొనవలెను. అదనముగా బస్టాండునకు ఎటువంటి సదుపాయములు కల్పించబడవు. **ముఖ్య గమనిక:- వేలపు నిబంధనలు వరుస నెం.1 నుండి 35 వరకు కార్యాలయపు పని వేళల యందు వచ్చి తెలుసుకొనవచ్చును.**

కె. రామచంద్రారెడ్డి, సర్పంచ్, తిరుచానూరు గ్రామ పంచాయతీ
డి. నీలకంఠేశ్వర రెడ్డి, విస్తరణాధికారి, (పం.రా & గ్రా.అ), తిరుచానూరు గ్రామ పంచాయతీ
పి.లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి,తిరుచానూరు గ్రామ పంచాయతీ

IN THE COURT OF SENIOR CIVIL JUDGE OF PUTTUR
O.S.No. 10 of 2022

Lakshmi Venkata Manjunadheswara Rice Producers, rep. by its Proprietor M.Kishore Kumar ...Plaintiff

Vs.

Ravilla Sujatha and others ...Defendants

Substituted Summons to the Defendant No.2

D.2) Ravilla Sasidhar, S/o.late.R.Veeraraghavulu Naidu, Kailasapuram Village, Parameswara Mangalam Post, Puttur Mandal, Tirupati District.

Please take summons that the above suit filed by the plaintiff against you and others for recovery of the suit cheque amount and it stands posted to 27-03-2023 for your appearance at 10.30 a.m., before the above Court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.

By order of court
K.B.NAGARAJA, POOJARI MUNIREDDY
Advocates for Plaintiff

In The Court of The V Additional District Judge: Tirupati
I.A.No. 217/2022, I.A.No. 138/2020
O.S.No. 312/2018

B.Subhash Chand Jain and another ...Petitioners/Plaintiffs

Vs.

M.Siddaiah (Died) and Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS 3 TO 5

R3) M.Neelavathi, wife of late M.Siddaiah
R4) M.Sridhar Babu, son of late M.Siddaiah
R5) M.Manjula, wife of K.Sreenivasulu

Nos.3 to 5 are residing at 19-12-655, Bairagipatteda, Tirupati Town & Urban Mandal, Chittoor District, presently residing at C/o Manjula, D.No.6-26, 2nd Floor, Near Kesavayanagunta water tank, Sainagar, Tirupati.

Please take notice that the petitioners filed the above petition under order XXII Rule 4 and R/w Section 151 of CPC R/w Rule 28 of CRP, in the above I.A.No. 217 of 2022 and the same is posted to **03.04.2023** for your appearance either in person or through your advocate, failing which the matter will be decided exparte.

(By the order of court)
Hearing Date: 03.04.2023 at 10.30 A.M.
GALI SREENIVASULU
Advocate for Petitioners, Tirupati

In The Court of The V Additional District Judge: Tirupati
I.A.No. 215/2022, I.A.No. 138/2020
O.S.No. 312/2018

B.Subhash Chand Jain and another ...Petitioners/Plaintiffs

Vs.

M.Siddaiah (Died) and Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS 3 TO 5

R3) M.Neelavathi, wife of late M.Siddaiah
R4) M.Sridhar Babu, son of late M.Siddaiah
R5) M.Manjula, wife of K.Sreenivasulu

Nos.3 to 5 are residing at 19-12-655, Bairagipatteda, Tirupati Town & Urban Mandal, Chittoor District, presently residing at C/o Manjula, D.No.6-26, 2nd Floor, Near Kesavayanagunta water tank, Sainagar, Tirupati.

Please take notice that the petitioners filed the above petition under 5 of Limitation act in the above I.A.No. 215 of 2022 and the same is posted to **03.04.2023** for your appearance either in person or through your advocate, failing which the matter will be decided exparte.

(By the order of court)
Hearing Date: 03.04.2023 at 10.30 A.M.
GALI SREENIVASULU
Advocate for Petitioners, Tirupati

In The Court of The V Additional District Judge: Tirupati
I.A.No. 216/2022, I.A.No. 138/2020
O.S.No. 312/2018

B.Subhash Chand Jain and another ...Petitioners/Plaintiffs

Vs.

M.Siddaiah (Died) and Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS 3 TO 5

R3) M.Neelavathi, wife of late M.Siddaiah
R4) M.Sridhar Babu, son of late M.Siddaiah
R5) M.Manjula, wife of K.Sreenivasulu

Nos.3 to 5 are residing at 19-12-655, Bairagipatteda, Tirupati Town & Urban Mandal, Chittoor District, presently residing at C/o Manjula, D.No.6-26, 2nd Floor, Near Kesavayanagunta water tank, Sainagar, Tirupati.

Please take notice that the petitioners filed the above petition under order XXII Rule 9 and Section 151 of CPC in the above I.A.No. 216 of 2022 and the same is posted to **03.04.2023** for your appearance either in person or through your advocate, failing which the matter will be decided exparte.

(By the order of court)
Hearing Date: 03.04.2023 at 10.30 A.M.
GALI SREENIVASULU
Advocate for Petitioners, Tirupati